www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 159 | బుధవారం | 11, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి..

- పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి
- సరైన కౌంటర్ దాఖలు చేయండి
- తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం
- తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీంకోర్టులో మిగతా 2లో..

## చట్టబద్ధ వలసదారులకు రాచమార్గం

- అక్రమ వలసదారులపై అంకుశం
- మరోమారు స్పష్టం చేసిన ట్రంప్



**వాషింగ్టన్,డిసెంబర్10(వార్త వేదిక సూర్య):** తాను అధ్యక్ష పదవి చేపట్టగానే అక్రమ వలసదారులు అందరినీ అమెరికా నుంచి వెళ్లగొట్టి, చట్టబద్ధంగా వలస వచ్చేవారికి మార్గం సులువు చేస్తానని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇది భారతీయులకు శుభవార్త కావచ్చు. ఈ మేరకు ఆయన ఎన్.బి.సి. టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివిధ అంశాలు వెల్లడించారు. 'అమెరికాలో సాధికారికంగా ప్రవేశం పొందాలను కునేవారు ఈ దేశాన్ని ప్రేమించాలి. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ అంటే ఏమిటో చెప్పగలగాలి' అని ట్రంప్ అన్నారు. 'కొన్ని దేశాల జైళ్ల నుంచి నేరస్థులు నేరుగా మిగతా 2లో..

## చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు

- ప్రభుత్వం స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తా
- ఐదు కంపెనీలపై హైడ్రా కమిషనర్‌కు కాటిపల్లి ఫిర్యాదు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఈరోజు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో కలిశారు. చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న పలు కంపెనీలపై ఆయన ఫిర్యాదు చేశారు. ఆయా కంపెనీల పేర్లు ఏమిటో కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. మిగతా 2లో..






# మాది ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. మిగతా 2లో..

## ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి మిగతా 2లో..






## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా మిగతా 2లో..



## రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ మిగతా 2లో..

## తారాస్థాయికి మంచు 'ఫ్యామిలీ వార్'

- మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి
- జల్‌పల్లిలో మరోసారి ఉద్రిక్తత
- మనోజ్‌ను అడ్డుకున్న భద్రతాసిబ్బంది
- గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లినమనోజ్
- మంచు ఫ్యామిలీలో తారాస్థాయికి చేరిన వివాదాలు
- ప్రాణహాని ఉందని అదనపు డీజీపీకి మనోజ్ దంపతుల ఫిర్యాదు

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** మంచు ఫ్యామిలీలో ఉద్రిక్తతలు మరింత వేడెక్కాయి. ఉదయం నుంచి మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మిగతా 2లో..



## మీ పనైపోయింది బిడ్డా ..

- అధికారంలోకి వస్తామని బీఆర్‌ఎస్ నేతలు కళలు కంటున్నారు
- బీఆర్‌ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మీరు అధికారంలోకి వస్తామని కళలు కంటున్నారని, మీ పనైపోయింది బిడ్డా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం బీఆర్ఎస్ దిగజారి మాట్లాడుతోందని ఆరోపించారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యంగా కవిత, కేటీఆర్ మరింత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చట్టసభల మిగతా 2లో..





## ఈనెల 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని మిగతా 2లో..



## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్‌ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు

**బెంగళూరు,(వార్త వేదిక సూర్య):** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్‌ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి..?

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## చట్టబద్ధ వలసదారులకు రాచమార్గం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికాకు వస్తున్నారు. అలాంటి 13,099 మంది నేరస్థులు అమెరికా వీధుల్లో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ ప్రమాదకర వ్యక్తులను మన దేశంలో ఉండనివ్వకూడదు. తక్షణం వెళ్లగొట్టాలి'అని ఉద్ఘాటించారు. అమెరికాకు అక్రమంగా వలస వచ్చిన తల్లిదండ్రుల సంతానం (డ్రీమర్స్)లో చాలామంది ఇక్కడే పుట్టి పెరిగారని, వారిలో చాలామంది గొప్ప ఉద్యోగాలు, వృత్తులు చేస్తున్నారని చెప్పారు. వారి సమస్యను పట్టించుకుంటానని స్పష్టంచేశారు. ప్రతిపక్ష డెమోక్రాట్లతో కలసి ఒక పరిష్కారం కనుగొంటానని వివరించారు.పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోల నుంచి అమెరికాలోకి లక్షల మంది అక్రమ వలసదారులు పోటెత్తుతున్నారని, దీన్ని నిరోధించకపోతే ఆ రెండు దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తానని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై రెండు దేశాలు హాహాకారాలు చేయగా కెనడా, మెక్సికోలు అమెరికాలో 51వ, 52వ రాష్ట్రాలుగా చేరిపోవడం మంచిదని ఆయన సలహా ఇచ్చారు. అమెరికా ఇప్పటికే కెనడాకు 10,000 కోట్ల డాలర్లు, మెక్సికోకు 30,000 కోట్ల డాలర్ల చొప్పున రాయితీలు ఇస్తోందనీ, వీటిని కట్టిపెట్టాల్సి ఉందన్నారు. చైనా తదితర దేశాలపై సుంకాలు పెంచితే సరకుల ధరలు పెరిగి సామాన్య అమెరికన్ పౌరులు నష్టపోతారని కంపెనీల సీఈవోలు కొందరు చేస్తున్న హెచ్చరికలను ట్రంప్ తోసిపుచ్చారు. సుంకాల సాయంతో తాను యుద్ధాలు ఆపానన్నారు.

## చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి రెండు నెలల క్రితమే తాను మాట్లాడానని వెల్లడించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. రెండు నెలల క్రితం తాను మాట్లాడానని, ఆ తర్వాత పది రోజులకు... అనుమతులు ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లబోమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని గుర్తు చేశారు.కానీ చెరువులను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాను ఫిర్యాదు చేసిన ఐదు కంపెనీలకు అనుమతులు ఇచ్చిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం... గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కొత్త నాటకానికి తెరలేపిందని విమర్శించారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఈ ఐదు సంస్థలకు సంబంధించి అనుమతులిచ్చిన అధికారులు, అండగా ఉన్న ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూఆక్రమణలను అరికట్టేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావాల్సి ఉందన్నారు.?

## ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది.
ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

## మాది ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చన్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

### ఈనెల 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సీఎస్ ఆదేశించారు. అలాగే, GHMC సమన్వయంతో RP నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని GHMC అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

మద్దూరులోని సోమనహల్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
ఎస్ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్ వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971- 2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999- 2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.

## రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం

(మొదటి పేజీ తరువాయి)

తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు.

## సిద్దిపేటలో తిరుమల శ్రీవారి ఆలయం నిర్మించండి

### టీటీడీ చైర్మన్‌కు హరీష్‌రావు వినతి



**హైదరాబాద్,డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** తెలుగు ప్రజలంతా కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.. త్వరలోనే సిద్దిపేట లో కొలువు దీరనుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. మంగళవారం (డిసెంబర్ 09న) తిరుపతి వెళ్లిన హరీశ్ రావు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిశారు. సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కోమటి చెరువు ప్రాంతంలో ఇప్పటికే.. 5 ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని టీటీడీ ఛైర్మన్‌తో హరీశ్‌రావు తెలిపారు. గతంలోనే టీటీడీకి చెందిన ఇంజనీరింగ్ అధికారులు కోమటి చెరువు ప్రాంతంలో పర్యటించి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారని బీఆర్ నాయుడికి తెలిపారు. అందులు అనుగుణంగానే ఆలయ నిర్మాణ నమునా, డిజైన్లను కూడా రూపొందించారని వివరించారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని తెలుగు ప్రజలంతా ఎంతో ఇష్టంగా కొలుస్తారని.. ఇలవేల్పుగా భావిస్తారని తెలిపారు. అలాంటి శ్రీవారి ఆలయం సిద్దిపేటలో నిర్మించడం గొప్ప అదృష్టమని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు.వచ్చే టీటీడీ బోర్డు మీటింగ్‌లో సిద్దిపేటలో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి ఆమోదం తెలిపేలా చొరవ తీసుకోవాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. కాగా.. ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా బీఆర్ నాయుడినే రావాల్సిందిగా హరీష్ రావు కోరారు. అందుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో.. సిద్దిపేటలో త్వరలోనే.. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు కొలువుదీరనున్నాడన్న మాట.కాగా.. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో.. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తిరుమలేశుని దేవాలయాలు నిర్మించటమే కాకుండా పాడుబడిపోతున్న ప్రముఖ పుణ్యక్షేత్రాలను పునరుద్ధరించే బృహత్కార్యాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. సిద్దిపేటలో కూడా టీటీడీ ఆలయాన్ని నిర్మించేందుకు గతంలోనే ప్రతిపాదన చేశారు. అందుకు కావాల్సిన స్థలాన్ని కూడా కేటాయించటం.. దాన్ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించటం, డిజైన్లు కూడా ఫైనల్ చేయటం జరిగిపోయాయి. అయితే.. తెలంగాణ, ఏపీల్లో ప్రభుత్వాలు మారటం, టీటీడీ బోర్డు కూడా మారిపోవటంతో.. ఈ నిర్మాణ పనులు పట్టాలెక్కలేదు. దీంతో.. హరీష్ రావే మరోసారి టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లటం గమనార్హం.

## మీ పనైపోయింది బిడ్డా ..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహం టచ్ చేసి చూడండంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఛాలెంజ్ విసిరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొంతమన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ తల్లికి మట్టి గాజులే ఉంటాయి, ఆభరణాలు ఉండవన్నారు. కవిత మాటలు మరోలా ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ తల్లిలో బీదరికం కనిపిస్తోందన్నారు.కేసీఆర్ ఆనాడు ఏర్పాటు చేసిన విగ్రహం కేవలం శ్రామికవర్గానికి సంబంధం లేకుండా ఉందంటూ అభ్యంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో కేసీఆర్ అధికారికంగా జీవోలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అసెంబ్లీ అంటే ఫామ్‌హౌజ్, సెక్రటేరియేట్ అంటే ప్రగతి భవన్‌గా భావించిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ తరలిస్తామని నేతలు చెప్పడంపై మండిపడ్డారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

(మొదటి పేజీ తరువాయి)

వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి.

## తారాస్థాయికి మంచు 'ఫ్యామిలీ వార్'

(మొదటి పేజీ తరువాయి)

మంచు మనోజ్ మధ్య జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో సాయంత్రం భార్యతో కలిసి అడిషనల్ డీజీపీని కలిసిన మనోజ్ కాసేపటి క్రితం తిరిగి జల్?పల్లి చేరుకున్నాడు. లోనికి వెళ్లిన మంచు మనోజ్‌పై దాడి జరిగినట్లు తెలుస్తోంది. చిరిగిన చొక్కాతో మంచు మనోజ్ బయటకు రావడం కనిపించింది. ముందుగా మనోజ్ దంపతులను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గేట్లు తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మనోజ్ మండిపడ్డారు. తమ కుమార్తె లోపల ఉందని లోనికి వెళ్లాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంత సేపటికి గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లాడు. కాసేపటి తరువాత మంచు మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు రావడం కనిపించింది. ఈ సమయంలో లోనికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. వారిపై చేయిచేసుకున్నారు. బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడిపోయారు. మీడియా ప్రతినిధులను బయటకు నెట్టి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు మంచు కుటుంబంలోని వివాదాలు పరస్పర ఫిర్యాదులతో రచ్చకెక్కాయి. మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్?పై కేసు నమోదైంది. ఇవాళ పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఇది ఆస్తికోసం కాకుండా ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని మనోజ్ తెలిపారు. తన భార్య మౌనికతో కలిసి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిశారు. న్యాయం కోసం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని వారు అదనపు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు ఇంటి వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. న్యాయం చేయాలంటూ మనోజ్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిసే వరకు పరిస్థితులు దారితీశాయి. ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడు మనోజ్?తో పాటు ఆయన భార్య మౌనికతో తనకు హాని ఉందని రాచకొండ కమిషనర్‌తో పాటు పహాడీషరీఫ్ పీఎస్?లో మోహన్ బాబు సైతం ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే నిన్న పెద్ద మనుషుల సమక్షంలో మోహన్ బాబుకు, మనోజ్?కు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరువురు స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేశారు. తాజాగా ఇవాళ విదేశాల నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు విష్ణుకు మోహన్ బాబు ఎయిర్?పోర్ట్?లో స్వాగతం పలికి ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సన్నిహితుల సమక్షంలో మోహన్ బాబు, విష్ణు, మనోజ్ సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కాసేపటికి ఉన్నపళంగా చర్చల మధ్యలోంచే భార్య మౌనికతో పాటు బౌన్సర్లను తీసుకొని మనోజ్ బయటకు వచ్చారు. చర్చల సమయంలో తన భార్యతో పాటు తన బౌన్సర్లను బయటకు పంపే ప్రయత్నం చేశారని మనోజ్ మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం తనకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికి తన బౌన్సర్లనే బెదిరించారని మనోజ్ వివరించారు. పోలీసుల ఏకపక్ష ధోరణిని ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ వివాదంలో తన భార్యతో పాటు 7 నెలల కుమార్తెను లాగడం అమానుషం అంటూ మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ బాబు నివాసం వద్ద నుంచి మనోజ్ వెళ్లిపోయిన తర్వాత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మనోజ్ బౌన్సర్లకు, విష్ణు బౌన్సర్లకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. జోక్యం చేసుకున్న విష్ణు ఇరువర్గాల బౌన్సర్లకు సర్దిచెప్పి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. మనోజ్ తరఫు బౌన్సర్లను విష్ణు గేటు బయటకు పంపించారు. అనంతరం ఆయన తరఫు బౌన్సర్లను మందలించారు. ఈ క్రమంలో మనోజ్ తరఫు బౌన్సర్లను కూడా భూమా మౌనిక మందలించారు. ఘర్షణ వాతావరణం తలెత్తేలా ప్రవర్తించొద్దని సూచించారు.అనంతరం బౌన్సర్లంతా గేటులోపలికి వెళ్లారు. ఇదిలా ఉండగా మోహన్‌బాబు నివాసానికి ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ గురువారెడ్డి చేరుకున్నారు. మోహన్ బాబు వాంగ్మూలం నమోదు చేసుకుని వెళ్లిపోయారు. అనంతంర ఓ న్యాయవాది మోహన్‌బాబు ఇంట్లోకి వెళ్లారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి, చట్టప్రకారం ముందుకెళ్లాల్సిన తీరు గురించి మోహన్‌బాబు న్యాయవాదితో చర్చించినట్లు సమాచారం. మరోవైపు ఏ కుటుంబంలోనైన గొడవలు సర్వసాధారణమని ఎంతో మంది కుటుంబాల్లో వివాదాలను పరిష్కరించి కలిపానని మోహన్ బాబు తెలిపారు. తమ కుటుంబంలో తలెత్తిన వివాదాన్ని కూడా సామరస్యంగా పరిష్కరించుకుంటామని వెల్లడించారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగావున్నాయి. ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటంలో తనకు న్యాయం జరిగే వరకూ ఎక్కడివరకైనా వెళ్తానని మనోజ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే భార్య మౌనికతో వెళ్లి డీజీపీ జితేందర్?ను కలిశారు. పోలీసుల తీరుతో పాటు తనకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. ఇక ఈ ఘటనలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.




విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183




# విగ్రహాల రూపం మార్చడం కాదు... ప్రజల బతుకుల్లో వెలుగులు నింపాలి

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, అంబేద్కర్ విగ్రహానికి వినతి : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్, డిసెంబర్ 10 (వార్తవేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపం మార్చడం కాదు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల బతుకుల్లో వెలుగులు నింపాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం స్థానిక సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని, ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని, పదిహేను వేల రైతు భరోసా, 4 పింఛన్, మహిళలకు 2500 తదితర హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలన్నారు. ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు ముటుకులోజు దయాకరాచారి, సుర్వి మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేశం, తాడూరి పరమేష్, గుండెబోయిన వెంకటేశం, రాగిరి సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, భగవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# డిసెంబర్ 15 వ తేదీన జరిగే సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి : ఎండి జహంగీర్

**చౌటుప్పల్ డిసెంబర్ 10 (వార్తా వేదిక సూర్య):**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల మున్సిపాలిటీలో డిసెంబర్ 15 16 17 తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతుంది.

ఈ మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కమిటీ చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15వ తేదీన జరిగే గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని చౌటుప్పల్ పట్టణ కమిటీ ఆఫీసు నుండి చౌటుప్పల్ పట్టణం ప్రదర్శనగా తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. తదనంతరం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ మండల కమిటీల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ గారు మాట్లాడుతూ ఉద్యమాల పురిటినీళ్లు చౌటుప్పల లో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ మూడవ మహాసభ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న జరిగే గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు..



ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ గారు జిల్లా నాయకులు బట్టుపల్లి అనురాధ గారు ఎండి పాషా బండారు నరసింహ గంగాదేవి సైదులు చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ చీర్క సంజీవరెడ్డి బొజ్జ బాలయ్య దండ అరుణ్ కుమార్ పల్లె మధు కృష్ణ బత్తుల దాసు ఆకుల ధర్మయ్య అవ్వా రీ రామేశ్వరి ఎండి రేష్మ పల్లె శివ తూర్పునూరి మల్లేశం బొడ్డు రాజు యు రమేష్ శ్రీను రాగిరి కిష్టయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# సిపిఎం బహిరంగ సభ విజయవంతం కోసం బైక్ ర్యాలీ

**చౌటుప్పల్, డిసెంబర్ 10 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణములు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలను పురస్కరించుకొని ఈనెల 15 వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల మున్సిపాలిటీలో ఈ నెల 15, 16, 17 తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఉద్యమాల పురిటినీళ్లు చౌటుప్పల్ లో జిల్లా సిపిఎం మూడవ మహాసభలో జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని, ఈ మహాసభల సందర్భంగా 15న జరిగే గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా నాయకులు బట్టుపల్లి అనురాధ, ఎండి పాషా, బండారు నరసింహ, గంగాదేవి సైదులు, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, చీర్క సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, దండ అరుణ్ కుమార్, పల్లె మధు కృష్ణ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, అవ్వారీ రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




# ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎన్ రెడ్డి

**వలిగొండ, డిసెంబర్ 10 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో గల సిఎన్ఆర్ వెంచర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రింట్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రముఖ పారిశ్రామికవేత్త, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ప్రభుత్వం అందించే అవకాశాలకు ఎదురు ఎదురుచూసి సమయాన్ని వృధా చేసుకోకుండా స్వతగా వ్యాపార మార్గాలను అన్వేషించి అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. గ్రామంలోని యువత అభిరుచికి అనుగుణంగా ఫాస్ట్ ఫుడ్‌ను అందించాలని ఆయన ఈ సందర్భంగా నిర్వాహకులను కోరారు. అనంతరం ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు సిఎన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రొప్రైటర్ జినుకల వెంకటేష్ మంజుల యాదవ్, కొడితల నాగరాజు, నవీన్, కసరబోయిన లింగయ్య యాదవ్, జెక్కిడి శ్రీను, చిట్టెడి శ్రీను, సుంకిశాల పరమేష్, నరేష్, మల్లయ్య, దాసు, అరూరు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల బిక్షపతి, సోషల్ మీడియా కన్వీనర్ సింగనబోయిన కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**తుర్కపల్లి, డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):**
అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు వీరబత్తిని బాలమణి అన్నారు. మంగళవారం హైదరాబాదులో ఆశా వర్కర్ల నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి ఆశా వర్కర్లను తుర్కపల్లి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఆశా వర్కర్లు వరమ్మ, వరలక్ష్మి, అనురాధ ,మంజుల, మాధవి, అంబికా ,జ్యోతి ,సుజాత, సంతోష, బుజ్జి ,లత, కవిత, తదితరులు ఉన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి

**తుర్కపల్లి, డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల పరిధిలోని రాంపూర్ తండాల గల మోడల్ స్కూల్ వద్ద మండల స్థాయి సీఎం కప్ క్రీడలను మంగళవారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ




చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన క్రీడలలో యువకులువిద్యార్థులు పాల్గొని నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. భవిష్యత్తులో జిల్లా రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని పథకాల సాధించాలన్నారు అంతే కాకుండా విద్యలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంచి భవిష్యత్తును లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్ ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి మండలంలోని జిల్లా పరిషత్ స్కూల్ల ప్రధానోపాధ్యాయులుపాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ ఈటిలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు యువకులు మరియు క్రీడల నిర్వహకులు పాల్గొన్నారు.

# 12, 13 తేదీలలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
జిల్లా వైజ్ఞానిక ప్రదర్శిని మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఈనెల 12 నుండి 13 వరకు జిల్లా విద్యాశాఖాధికారి యాదాద్రి భువనగిరి గారి ఆధ్వర్యంలో విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల రాయగిరిలో నిర్వహించబడును అని తెలిపారు. ఇట్టి ప్రదర్శనలోఇన్స్పైర్ ప్రదర్శనలు 131 మరియు సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు 150 ప్రదర్శించబడును. ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ప్రదర్శనలో పాల్గొనే అవకాశం కల్పించబడుచున్నది. ఈ ప్రదర్శన కోసం వివిధ బాధ్యతలను నిర్వహించడానికి 15 కమిటీలను రూపొందించామని డీఈఓ గారు తెలియజేశారు. ఇన్స్పైర్ లో పాల్గొనాల్సిన 131 పాఠశాలలు తప్పనిసరిగా హాజరు కావాలి. 12.12.2024 నాడు ఉదయం ఎనిమిది గంటలకు విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల రాయగిరికి తమ ప్రదర్శనతో పాటు ఒక విద్యార్థి మరియు ఒక గైడ్ టీచరు మాత్రమే హాజరు కావలెనని తెలియజేశారు.

# ఘనంగా ఇల్యాస్ జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
ఈ రోజు భువనగిరి పట్టణంలోని స్థానిక ఏరియా ఆసుపత్రి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ రాజ్ మినిస్ట్రీల్ ఉద్యోగల సంఘం జిల్లా ఉప అధ్యక్షులు



ఎండీ ఇల్యాస్ జన్మదిన వేడుకలను ఆయన స్నేహితులు స్కూటీ ఉద్యోగులు అభిమానులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి లో రోగులకు పండ్లు మరియు బ్రేడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి అర్జున్ ఎండి ఇర్ఫాన్ సాయి ఫన్నీ పల్లెపాటి రాము చరణ్ బాల్రాజ్ సాయి పల్లెపాటి రాజలింగం పల్లెపాటి గౌరీ శంకర్ ఎండి అహ్మద్. తదితరులు పాల్గున్నారు.

# వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించాలి

## - కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** 11వ వ్యవసాయ గణన పకడ్బందీగానిర్వహించాలని,వ్యవసాయ అధికారులు రైతులకు అండగా వుంటూ క్షేత్రస్థాయిలో తిరిగి రైతుల తో మమేకం అవుతూ రైతుల సమస్యలను తెలుసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.

మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో 11వ వ్యవసాయ గణన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ హాజరైన వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డి ఏ ఓ, యమ్ ఏ ఓ, ఏ ఈ ఓ ల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11వ వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించి,త్వరగా పూర్తి చేయాలని కోరారు. 92 క్లస్టర్ గ్రామాలు ఉన్నాయని, సంబంధిత అధికారు లందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. గ్రామాలలో రైతు వేదికలు నిర్వహించాలన్నారు. వ్యవసాయంలో రైతులకు లాభసాటిగా వుండే పంటల మీద అవగాహన కల్పించాలన్నారు. రైతులతో మంచిగా మాట్లాడుతూ స్నేహపూర్వకంగా ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన అన్ని అంశాలను తెలియపరుస్తూ సమాచారం డాటా ట్యాబ్ ఎంట్రీలో తప్పకుండా పొందుపరచాలన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎస్ ఓ రాజమ్మ ,జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, అసిస్టెంట్ డైరక్టర్ అగ్రికల్చర్ అధికారి నీలిమ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, ఎమ్ పి స్ ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయండి



**ఆత్మకూర్ (ఏం) డిసెంబర్ 11(వార్త వేదిక సూర్య):**
సిపిఎం జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈనెల 15 జరిగే జన జాతర బహిరంగ సభలో వేలాది మంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చినారు. మంగళవారం ఆత్మకూరు మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామం మహాసభల జయప్రదం కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినారు.

ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధిలో ప్రజల పక్షాన సమరశీలంగా ఉద్యమించింది సిపిఎం ఎర్రజెండాని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నాటినుండి నేటి వరకు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడినామని అన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి, ప్రాజెక్టులు పూర్తి కావాలంటే ప్రజలు ఎర్రజెండాను అక్కున చేర్చుకొని ఆదరించి పోరాటాలలో కలిసి రావాలని కోరారు. ఈ నేల15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో సిపిఎం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 15న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో జిల్లా సమస్యలపై సమరభేరి మోగిస్తామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బివి. రాఘవులు, మాజీ పార్లమెంటు సభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనమండలి సభ్యులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, వృత్తి దారులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, కన్నబోయిన మల్లేశం, పొన్నం రాజమల్లు, ఉప్పల బిక్షం, మహిళా సంఘం అధ్యక్షురాలు పొన్నం అండాలు,పద్మ,రాంబాబు, కన్నబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

**యాదగిరిగుట్ట (వార్త వేదిక సూర్య): మంగళవారం 10 :** గుండాల మండల పోలీస్ స్టేషన్ దగ్గర ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కారించాలని మంగళవారం ఆశ వర్కర్స్ కార్యకర్తలు గుండాల మండల పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించాగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ మాట్లాడుతు ధర్నా చేస్తే అరెస్ట్ చేస్తారా అని అడుగుతున్నారు ఆశ వర్కర్స్. ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 చెల్లించాలన్నారు. కార్మికులను గుర్తించి కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

గుండాల పోలీస్ స్టేషన్ గేటు ముందు ఆశావర్కర్లు ఆందోళన చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రూ.18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ ముందు బైటాయించారు.

దీంతో పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ వద్ద ఆశ వర్కర్స్ ధర్నా వాతావరణం నెలకొంది.

రంగంలోకి దిగిన పోలీసులు అక్కడికి చేరుకుని ఆశా వర్కర్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.దీంతో పరిస్థితి విషమించడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి వారిని పోలీసులు ఈ క్రమంలో ఓ ఆశా వర్కర్స్‌కి నచ్చ జెప్పే ప్రయత్నం చేస్తున్నారు.




ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ సుజాత, శోభారాణి, మహేశ్వరి, రేణుక, భాగ్యమ్మ, మంజుల, ఫారీదా, అరుణ, భాగ్యలక్ష్మి, మంజుల, కవిత,లావణ్య,కలమ్మ,నవణీత, జయలక్ష్మి, సుమలత, విరాలక్ష్మి, రామ,బారి ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి : పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్

**భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 10,(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి మద్యం అమ్మకాలతో యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని , మాదకద్రవ్యాలను నిర్మూలించకుంటే ఈనెల 16న అసెంబ్లీ ముట్టడి చేపడతామని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర అధ్యక్షుడు సాగర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మత్తు పదార్థాల అమ్మకాల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్లో పేద ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని, ప్రైవేట్ హాస్పిటల్లో ప్రజల్ని పీల్చి పిప్పిచేస్తూ దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు అనేక హామీ లు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను విస్మరించిందని విమర్శించారు. ఉద్యోగాల ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేసి భారీగా ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు.




మత్తు పదార్థాలతో యువత బానిసలుగా మారుతున్నారని , మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, జిల్లా నాయకులు పగడాల శివ, నాయకులు చిరబోయిన బాలకృష్ణ, చకిలం వెంకటేష్, ఆకుల కృష్ణ , మోహన్ రెడ్డి , నవీన్, కిషోర్ ,బుచ్చయ్య, బాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ బావిని పూడుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10, (వార్త వేదిక సూర్య):**
మండలంలోని భీమనపల్లి గ్రామ పరిధిలోని 273 సర్వే నెంబర్ లో గల వ్యవసాయ బావిని పూడ్చి వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు గూని బుచ్చయ్య , ఉప్పు నూతల యాదగిరి, ఉప్పు నూతన నరసింహ, శంకరయ్యలు డిమాండ్ చేశారు.

మంగళవారం భీమనపల్లిలో వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన రైతులు నరసింహ నారాయణరెడ్డి మల్లారెడ్డి పర్వతాలు నక్షబాట ఉందని చెప్పి మంగళవారం టిప్పర్లతో మట్టిని పోసి వ్యవసాయభావిని పూడ్చి వేశారని ఆరోపించారు. 40 సంవత్సరా లుగా వ్యవసాయ భావిపై ఆధారపడి పంటలు పండించామని తెలిపారు. గతంలో ప్రభుత్వ నిధులు మంజూరు చేయగా చెరువు పూడిక తీత పనులు చేపట్టామని , అన్నారు. వ్యవసాయభావిని పూడ్చువద్దని అడ్డుకుంటే కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ తమపై పోలీసులు భయాందోళన గురి చేస్తూ అక్రమ కేసులు బనాయి స్తున్నారని, రాత్రి వేళలో పోలీస్ బలగాలతో మట్టి పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బావులు చెరువులను పరిరక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు . గ్రామం నుంచి హైద ర్ పూర్ శివారు వరకు 18 ఫీట్ల నక్షబాట ఉంటే కేవలం నలుగురైదుగురు రైతుల పొలాల నుంచి అక్రమంగా 30 ఫీట్ల బాట వేసి మట్టి పోస్తున్నారని దాంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని రైతులు కోరారు.






## ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించం

**గుండాల, (వార్త వేదిక సూర్య):**
టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం గుండాల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మందాడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాంక్షను నెరవేరుస్తూ ఎన్నో పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఈ తెలంగాణ తల్లి రూపాన్ని ప్రతి తెలంగాణ పౌరుడు గుండెల్లో ముద్రించి ఉన్నదని నేడు అధికారం మారినంత మాత్రాన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని ప్రతి గడపకు ఈ తెలంగాణ తల్లి గుండెల్లో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కోశాధికారి కాసం నాగేష్, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అట్ల రంజిత్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు కొమగల దయాకర్,యూత్ ఉపాధ్యక్షులు ఎగమాటి వేణుగోపాల్ రెడ్డి, జటంగి రాజు, ఉస్మాన్, రాఘవులు, బాలమల్లు, నాగేల్లి రమేష్, మరియు టిఆర్ఎస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం చీఫ్ పిఆర్ఓను సన్మానించిన అయ్యప్ప స్వాములు

**తుర్కపల్లి, డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు ముఖ్యమంత్రి చీఫ్ పి ఆర్ ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆయనకు అయ్యప్ప స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి గురుస్వామి పెండెం శ్రీనివాస్ ,గురు స్వాములు బద్దం రామ్ రెడ్డి, పత్తిపాటి ఆనంద్, బొల్లారం రవి పాల్గొన్నారు

## తొలిచుక్క రత్నమాంబకు ఘన నివాళి

**తుర్కపల్లి, డిసెంబర్ 10 వార్త వేదిక సూర్య:**
తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆశ్రమం స్థాపించి భక్తుల ఎన్ని సంవత్సరాలు 40 సంవత్సరాల నుండి భక్తులకు సేవలు అందించిన శ్రీ మాతగా పిలువబడుతున్న తొలి చుక్క రత్నమాంబ మంగళవారం మృతి చెందారు.

గ్రామంలో శ్రీమాతా ఆశ్రమాన్ని స్థాపించి భక్తుల సాధక బాధకాలను తీరుస్తూ ప్రజాసంక్షేమమే తన ధ్యేయంగా భావించి ఎన్నో రకాల సమస్యలతో వచ్చిన భక్తులకు




పరిష్కారాలు చూపుతూ ధైర్యాన్ని నింపుతూ సేవలందిస్తున్న ఆమె మరణించడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు శోకసముద్రంలో మునిగారు.

యాదాద్రి భువనగిరి జిల్లా, సిద్దిపేట జిల్లా, మేడ్చల్ జిల్లా పలు జిల్లా నుండి అధిక సంఖ్యలో శ్రీమాతా ఆశ్రమానికి వచ్చి సమస్యల పరిష్కారానికి అమ్మవారిని దర్శించుకునే భక్తులు రత్నమాంబ లేకపోవడంతో బాదాప్త హృదయంతో ఆమె అంతిమయాత్రలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

మండలానికి చెందిన అన్ని పార్టీల నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు






## ఘనంగా ఇల్యాస్ జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
ఈ రోజు భువనగిరి పట్టణంలోని స్థానిక ఏరియా ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ రాజ్ మినిస్ట్రీల్ ఉద్యోగల సంఘం జిల్లా ఉప అధ్యక్షులు ఎండీ ఇల్యాస్ జన్మదిన వేడుకలను ఆయన స్నేహితులు స్కూటీ ఉద్యోగులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో రోగులకు పండ్లు మరియు బ్రేడ్ పంపిణి చేశారు. అనంతరం తన ఇంటి వద్ద జరిగిన ప్రత్యేక జన్మదిన కార్యక్రమంలో ఆయన స్నేహితులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువలు కప్పి పూలదండలు వేసి కేకులు కట్ చేయించారు ఘనంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇరపాక నరసింహా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అమానతుల్లా, రమణారెడ్డి అర్జున్ ఎండి ఇర్ఫాన్ సాయి ఫన్నీ పల్లెపాటి రాము చరణ్ బాల్రాజ్ సాయి పల్లెపాటి రాజలింగం పల్లెపాటి గౌరీ శంకర్ ఎండి అహ్మద్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాల ఉద్యమ ఫలితంగా ఎస్సీ కులాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు

**రంగారెడ్డి, మంగళవారం 10(వార్తవేదిక సూర్య):**
కొంగరకలాన్ కలెక్టర్ ఆఫీస్ నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిజర్వేషన్ సాధనకై కమిషనర్ కు వినతిపత్రం షెడ్యూల్ కులాల ఉపకులాల వర్గీకరణకై అధ్యయనాన్ని నిర్వహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో డాక్టర్



జస్టిస్ షమీం అక్తర్ ( మాజీ హైకోర్టు న్యాయమూర్తి) ని కలిసి మాదిగ ఉపకులాల జనాభా దామశ ప్రకారము వర్గీకరణ చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ మీసాల మల్లేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక మరి గణేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చీరాల నరసింహారావు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుర్జ కుంట నరసింహ గారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల బాలయ్య గారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగులపల్లి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొడ్డు నరసింహారావు మరియు సంతోష్ తదితరులు పాల్గొన్నారు...

## కబడి వాలీబాల్ పోటీలలో గెలుపొందిన ముత్తిరెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్ క్రీడాకారులు

**మోటకొండూరు/వార్తా వేదిక సూర్య:**
సిఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలలో భాగంగా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మండల కేంద్రంలో పోటీలు నిర్వహించారు .ఈ పోటీల్లో భాగంగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో కబడ్డీ ఆటలో రెండవ బహుమతి ,బాలికల విభాగం కబడ్డీలో రెండవ బహుమతి ,వాలీబాల్ ఆటలో



మొదటి బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ గఫర్ అభినందించారు.గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆటల్లో గెలుపుపొంది పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు.





## ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కృషి చేయాలి

### పార్టీ పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేయాలి : తెలుగుదేశం ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య

**చౌటుప్పల్, డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):**
సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం లింగోజిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి సభ్యత్వం నమోదు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా తెలుగుదేశం సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారు గతంలో లింగోజిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కంచుకోటగా నిలిచింది

సర్పంచులుగా ఎంపీటీసీ మెంబర్లుగా గెలిపించుకున్న ఇక్కడ తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు అందరూ కూడా విధిగా సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరడం జరిగినది లింగోజిగూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఉన్నప్పుడే చాలావరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగినవని తెలిపినారు కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ నల్ల పర్వతాల యాదవ్ మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ మండల కార్యనిర్వాక కార్యదర్శి తడక కోటేశ్వర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు బోసి నరసింహ మాజీ అధ్యక్షులు



ఎర్రగోని మలేష్ యాదవ్ మాజీ సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీమన్నారాయణ మందారపు శ్రీనివాసరావు బోదుల గణేష్ పర్ని శంకర్ రెడ్డి గూడూరు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అయ్యప్ప దీక్ష మాలధారణస్వాముల నిత్య అన్నప్రసాద వితరణ

**చౌటుప్పల్, డిసెంబర్ 10 (వార్తవేదిక సూర్య):**
చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 20వ రోజు శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కార్యక్రమం నిర్వహించిన కుర్రా తరుణ్ కుమార్ సాయి సంకిర్తి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి కుమారుడు విశృత్ మరియు దాసరి తులసి రాకేష్ దంపతులు తులసి పుట్టినరోజు సందర్భంగా వారి ఆప్తుడు కప్పాటి సాయి వంశి గారు అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది.
వారికి వారి కుటుంబానికి అష్ట అయిశ్వార్యలు ఆయిరు ఆరోగ్యాలు ప్రసాదించాలి కోరుతూ అయ్యప్పస్వామినీ మనసారా కోరుకుంటున్నాం.

ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునురి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ ఐతగొని శ్రీను గౌడ్ సొవ్వాజు మల్లేష్ చారి కళ్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ పోల్దాస్ రాజు మారగొని గణేష్ గౌడ్ చెరకు రాము గౌడ్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ మలిగె రవి తీర్పునూరి మల్లేష్ గౌడ్ మేకల అనిల్ దేశగొని రాజు సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్ జగన్ చెరకు రాకేష్ గౌడ్ మలిగె సాయి మార్గం శేఖర్ మోహన్ కృష్ణ మాదగోని స్వామి హర్ష గౌడ్ ఆప్పిడి శేకర్ రెడ్డి శివ ఆందోజు సన్నిత్ చారి చెవగోని శ్రవణ్ సురేష్ శ్రీకాంత్ గుండు రాజు గంట నరేందర్ సాగర్ ఉప్మాగుల బోసు భాను కొండ శశి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 13న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి: సిఐటియు

**రామన్నపేట, డిసెంబర్ 10(వార్తా వేదిక సూర్య):**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంకై గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో ఈ నెల 13న ఇందిరా పార్క్ లో




నిర్వహించే బహిరంగ సభకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు,గ్రామపంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కార్మికుల ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్ ,బిల్ కలెక్టర్లకు ప్రతేక స్టేటస్ కల్పించి రెండో పిఆర్సి అమలు కార్మికులను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కల్పించాలని సమయ కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పంచాయతీ కార్మికులకు స్పష్టమైన హామీ ఇవ్వకుంటే అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు గాదె ఎల్లయ్య, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దృఢత్వానికి మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి

**వలిగొండ, డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):**
శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని మండల ప్రత్యేక అధికారి జగన్నాథం అన్నారు.

మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించే సీఎం కప్ క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని క్రీడల్లో రాణిచడానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని యువతి, యువకులు క్రమశిక్షణతో సాధన చేసి గ్రామీణ క్రీడల్లో ప్రతిభను చాటి మండల, జిల్లా స్థాయిల్లో రాణించిన ఎందరో క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిల్లో ప్రాతినిధ్యం వహించడానికి గ్రామీణ క్రీడలు పునాదులుగా నిలుస్తాయని, గ్రామీణ, మండల స్థాయి క్రీడోత్సవాలను విద్యార్థులతోపాటు యువత క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, మండలానికి మంచిపేరు తేవాలని సూచించారు. ఈ




కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్రెడ్డి, జిల్లా యువజన క్రీడోత్సవాల అధికారి ధనుంజయ్య, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజును పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం

**చౌటుప్పల్, డిసెంబర్ 10 (వార్తవేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పెద్ద కొండూరు గ్రామ శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమంలోని వయోవృద్ధు లకు మంగళవారం మాధవి - మల్లేష్ యాదవ్ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ పుట్టినరోజు, పెళ్లిరోజులకు విచ్చలవిడి ఖర్చు చేయకుండా తిండి లేక ఇబ్బంది పడుతున్న అభాగ్యులకు సహాయం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్, చినుకని



యువరాజు, మాజీ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ దుర్క కృష్ణ, మండల ఉపాధ్యక్షులు యేష బోయిన కృష్ణ, భూత్ అధ్యక్షులు మోర నాగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**చౌటుప్పల్, డిసెంబర్ 10 (వార్తవేదిక సూర్య):**
చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని మణికంఠ వెంచర్ లో మంగళవారం బొబ్బిళ్ళ మురళి గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన బోనకుర్తి బాలచందర్ గురుస్వామి 18వ శబరిమల యాత్ర సందర్భంగా వేలాదిమంది అయ్యప్ప భక్తుల సమక్షంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ, పంచామృత అభిషేకములు నిర్వహించారు.



ఈ సందర్భంగా బాలచందర్ స్వామి ని స్వాములందరూ ఆశీర్వదించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ గురు స్వాములు తూర్పాటి శంకర్, కామిశెట్టి భాస్కర్, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, చింతల సాయిలు, పందుల స్వామి, చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరు నరసింహ, అంతటి రాము గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, సుక్క సుదర్శన్, కామిశెట్టి శ్రీనివాస్ తదితర అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లలో యూనిఫాం పంపిణీ

**తుర్కపల్లి, డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం పిల్లలకు పంపిణీ చేసిన యూనిఫామ్ లను అంగన్వాడీ టీచర్లు మంగళవారం పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు తునికి లక్ష్మి ,సిహెచ్.స్వరూపలు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన



యూనిఫామ్ను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, పిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.








## డిసెంబర్ 18న జరగబోయే మాదిగ విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలి

**MSF జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ**

**దేవరకొండ డిసెంబర్ 10 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా MSF జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ విచ్చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ, డిసెంబర్ 18న మహాత్మా గాంధీ యూనివర్సిటీకి మందకృష్ణ మాది విచ్చేస్తున్నారు. సందర్భంగా మాదిగ విద్యార్థులు ఎస్సీ వర్గీకరణ అమలుపరచుకోవడానికి ఉద్యమాల్లో, క్రియాశీలకంగా పని చేయాలని, ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే, జాతి బిడ్డలందరు బాగుపడతారని, మాదిగ విద్యార్థి సంఘాలు, అలాగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్,ఎం ఈ ఎఫ్, అనుబంధ సంఘాలు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని వారుమాట్లాడారు, ఈ కార్యక్రమంలో MSF ఉస్మానియా యూనివర్సిటీ వెంకటేష్, ఆడెపు నాగరాజు, మారుపాక గోపాల్, చింతకుంట మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను, శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నల్లగొండ, డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి జూనియర్ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థల సేకరణ విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో పర్యటించి పలు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు, ముందుగా సర్వేనెంబర్ 515, 516 లో మోడల్ స్కూల్ పక్కన ఉన్న 3




ఎకరాల స్థలాన్ని ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి తనిఖీ చేశారు. అనంతరం 827 సర్వేనెంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆ తర్వాత రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 555 556, 560 సర్వే నెంబర్లలో ఉన్న స్థలాలను ఆమె పరిశీలించి రెవెన్యూ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు అనువైన స్థలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేయాల్సి ఉందని, గుర్తించిన స్థలాలకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని తహసిల్దార్ పుష్పను ఆదేశించారు, జిల్లా కలెక్టర్ వెంట మండల స్పెషల్ ఆఫీసర్, మార్కెటింగ్ ఎ డి ఛాయాదేవి, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## పౌరులకు అనేక హక్కులు కల్పించబడ్డాయి

**- జిల్లా జడ్జి ఎం.నాగరాజు**

**నల్లగొండ డిసెంబర్ 10 (వార్త వేదిక సూర్య):**
మానవుల హక్కులకు భంగం కలిగినపుడు న్యాయ స్థానాల ద్వారా పౌరహక్కులు కాపాడడం జరుగుతుందని జిల్లా జడ్జి .ఎం. నాగరాజు అన్నారు. ప్రపంచ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణం నుండి గడియారం చౌరస్తావరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా జడ్జి మాట్లాడుతూ పౌరులకు అనేక హక్కులు కల్పించబడ్డాయని అట్టి హక్కులను మానవులు స్వేచ్ఛగా అనుభవించవచ్చని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కూడా మానవహక్కులు




కాపాడడం కొరకు ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు అన్ని దేశాలలో మానవహక్కుల దినోత్సవము డిసెంబర్ 10న జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మానవహక్కులతో పాటుగా అన్ని ప్రాణుల హక్కులను కూడా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫామిలీ కోర్టు జడ్జి డి. దుర్గ ప్రసాద్ నాల్గవ అదనపు జడ్జి కవిత పోసో కోర్టు జడ్జి కులకర్ణి విశ్వనాధ్ దిలీప్ రావు సీనియర్ సివిల్ జడ్జి డి.వి.ఆర్.తేజో కార్తీక్ , మెజిస్ట్రేట్ శ్రీమతి శిరీష , మేజిస్ట్రేట్ సౌందర్య , బార్ ప్రెసిడెంట్ సెక్రటరీ ఎస్ .వెంకట్ రెడ్డి , జి. లింగయ్య గౌడ్ , అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ శ్రీ రాములు నాయక్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ .ఎన్ .భీమార్జున్ రెడ్డి, ఎం లెనిన్ బాబు, టి. వి ప్రసాద్, పానెల్ అడ్వొకేట్లు, న్యాయవాదులు,న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం. వీరబాబు , పార లీగల్ వాలంటీర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 12 చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 10(వార్తా వేదిక సూర్య):**
అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 12న జరుగు చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12 హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్నామని డి డబ్ల్యు ఓ మరియు సిడిపిఓ ఆఫీసులలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిసెంబర్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమానికి టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసమరించుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, క్రచ్ సెంటర్స్ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని, గ్రాట్యూటీ, పిఎఫ్, ఈఎస్ఐ ఇతర సమస్యలను పరిష్కరించాలని, చివరి జీతం లో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ టీచర్స్ కు రాష్ట్రంలో 4,000 మంది ఉన్నారని వారిని మెయిన్ టీచర్ గా ప్రమోషన్ ఇస్తూ



ఉత్తర్వులు ఇచ్చింది ప్రభుత్వం కానీ నేటికీ హెల్పర్ జీతాలు ఇవ్వడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం ఇచ్చినా ప్రమోషన్ల ప్రకారం మెయిన్ టీచర్ వేతనం ఇవ్వాలని, మినీ సెంటర్లకు హెల్పర్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్ కు రెండు లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి జీవోలు ఇవ్వలేదని, ఇప్పటి కి టీచర్లకు లక్ష రూపాయలు హెల్పర్ కు 50,000 ఇవ్వడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలే అమలు కాకపోతే ఎవరిని నమ్మాలని అన్నారు. జిల్లాలో పది నెలలుగా రూమ్ రెంట్లు సెంటర్ అద్దె లు ఇవ్వలేదని, గ్యాస్ సిలిండర్, కూరగాయల బిల్లు ఇతర బిల్లు పెండింగ్ లో ఉన్నాయని జిల్లా అధికారులు చొరవ చేసి ఇవ్వాల్సిన బిల్లులను పెండింగ్లో పెట్టడం అన్యాయం అన్నారు.

టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న దగ్గర ఇతర టీచర్లకు ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చిన ఇన్చార్జి అలవెన్స్ ఇవ్వకపోవడం సరికాదని అన్నారు . ఇన్చార్జి అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కోట్ల అశోక్ రెడ్డి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి, నాయకులు శాంతదేవి, పద్మ,నళిని తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఎం పోరాటాలు ఉధృతం చేస్తాం...

**- జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 10(వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిండి ఎత్తిపోతల ఎస్ఎల్బీసి త్వరగా పూర్తిచేసి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన పేదల బతుకులు మారడం లేదని దోపిడికి గురయ్యేవాడు ఉన్నంతకాలం పాలకులు పేదవాడిని దోచుకుంటూనే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగానే మాటలు చెబుతూ కాలం వెళ్ళ తీస్తున్నారు తప్ప మాటలు కోటలు దాటుతున్న ఆచరణ గడప దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ సమావేశంలో నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయుటకై తక్షణమే బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఎక్కడ సమస్యలు అక్కడే ఉంటే సంవత్సరం పాలన సాధించిన విజయాలని సంబరాలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావిజయోత్సవ సభలో మంత్రులు ఇచ్చిన మాట కు కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజా సమస్యల పైన పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో వరుసగా విద్యా సంస్థలో ఫుడ్ పాయిజన్ అవుతుంటే కంటితుడుపు చర్యలాగ కిందిస్థాయి ఉద్యోగులపై కొరడా ఝుళిపిస్తున్నారు తప్ప టెండర్లు వేసి, నాణ్యతలేని సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా




శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల తరఫున పోరాటాలకు సిపిఎం పార్టీ ముందుంటుందని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చేలగాటం ఆడుతున్నదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి మార్పు కావాలి అని చెప్పిన మాటలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. తక్షణమే రైతుబంధు నిధులు విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో హామీలు అమలు చేయకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సాగునీరు, త్రాగునీరు ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అన్నారు. ఆశ వర్కర్లు తమ హక్కుల కోసం హైదరాబాదులో ఆందోళన చేస్తే పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించి మహిళలని చూడకుండా బూతులు మాట్లాడుతూ కేసులు బనాయించడం జరిగిందని, వెంటనే వారిపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ఒకరిపై ఒకరు బూతులు తిట్టుకుంటూ పత్రికల్లో అవపడుతున్నారు తప్ప ప్రజా సమస్యలపై ఏ ఒక్క రాజకీయ పార్టీ మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. పేదల పక్షాన,కార్మికుల, పక్షాన రైతుల పక్షాన నికరంగా నిజాయితీగా పోరాడే పార్టీ సిపిఎం అని అన్నారు . భవిష్యత్తులో పేద మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం,స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రజలందరినీ చైతన్యపరిచే బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీ నారాయణ, పాలడుగు నాగార్జున ,పాలడుగు ప్రభావతి ,కందాల ప్రమీల, వీరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 10(వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వం మానవ హక్కుల తో పాటు మహిళలకు ప్రత్యేకమైన హక్కులను కల్పిస్తున్నారు కానీ వాటికి రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయని, హక్కులు హరించబడితే సమాజం ప్రమాదంలో పడుతుందని, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్థానిక నల్లగొండ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో మానవహారాన్ని నిర్వహించి హక్కుల పట్ల వారికి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల పై నిరంతరం చర్చలు జరుపుతూ మానవ జీవన వికాసానికి కావలసిన అనేక నూతన హక్కులను అందిస్తుంది. కానీ రోజురోజుకు జీవించే హక్కు ప్రమాదంలో పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం నిరంతరం హక్కులను హరించి వేస్తుందని వారన్నారు. ఐక్యరాజ్యసమితిలో భారతదేశ పాలకులు పుంకాను పుంకాలుగా ప్రసంగాలు ఇస్తారు కానీ తమ దేశంలో మహిళపై జరుగుతున్న ఆకృత్యాలపై గాని,దళితులపై జరుగుతున్న దాడుల పై గాని ఏనాడు స్పందించరని,ఉత్తర భారత దేశంలో మహిళపై అత్యాచారాలు తీవ్రమయ్యాయని వీటిపైన మోడీ ప్రభుత్వం ఏనాడు నోరు






మెదుపదని వారన్నారు.

దేశంలో రోజురోజుకు కులోన్మాధ హత్యలు, మహిళపై అత్యాచారాలు తీవ్రమయ్యాయని రోజురోజుకు మహిళ పట్ల క్రైమ్ రేటు పెరిగిపోతుందని అందుకు నిదర్శనం జాతీయ స్థాయి క్రైం నివేదికే అన్నారు. ఆదివాసి గిరిజన మహిళలపై ఆకృత్యాలు ఎక్కువ అయ్యాయని వారి పట్ల ప్రభుత్వాలు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని, ప్రభుత్వం వారికి ప్రత్యేకమైన రక్షణ కల్పించాలని కోరారు. పార్లమెంటులో మహిళ కోసం పదుల చట్టాలు రూపొందించారు గాని ఆచరణలో అమలు కావడం లేదని వారు అన్నారు. భారత రాజ్యాంగం హక్కుల విషయంలో ఎలాంటి కుల,మత,లింగ వివక్షత పాటించరాదని చెబుతున్నా మహిళలు హక్కులను పొందే విషయంలో తీవ్రమైన వివక్షతలకు గురవుతున్నారని ఆమె అన్నారు.దేశం నలుమూలల రోజుకు పదుల సంఖ్యలో అత్యాచారాలు జరుగు తున్న నిరోధించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు నేరస్తులకు రక్షణ కల్పిస్తూ మహిళల పట్ల వివక్షత చూపుతున్నారని వార న్నారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాదా, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, కారంపూడి ధనలక్ష్మి, చెనబోయిన నాగమణి, పాదురు గోవర్ధన,మేకల వర్ణ, ఎండీ సుల్తానా, జిల్లా కమిటీ సభ్యులు కానుకుంట్ల ఉమారాని,కౌసల్య, శశికళ, జంజిరాల ఉమా, రామలింగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి: సమగ్ర శిక్ష ఉద్యోగులు

**నల్లగొండ డిసెంబర్ 10( వార్త వేదిక సూర్య)**
ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపు 1100 మంది వివిధ విభాగాల్లో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తు విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నామని తెలిపారు, అయినప్పటికీ తమకు సరైన వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు పరిష్కరించడం లేదని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి అప్పటి వరకు పే స్కెల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా పది లక్షలు, ఆరోగ్య భీమా పది లక్షల సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ చేసిన వారికి 25 లక్షలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియమాకాలల్లో వెయిటేజ్ కల్పించాలని అలాగే రీ ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరవధిక సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతుతెలిపారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోలుగురి కృష్ణ, జనరల్ సెక్రెటరీ బొమ్మగాని రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు కే. చంద్ర శేఖర్, కోశాధికారి పి. పుష్పలత, మహిళ అధ్యక్షుడు జి మంజుల, మహిళా కార్యదర్శి సావిత్రమ్మ, గౌరవ




సలహదారులు కొండయ్య ముఖ్య సలహాదారులు క్రాంతి కుమార్, నీలాంబరి, అసోసియేట్ ప్రసిడెంట్ వెంకటేశ్వర్లు, సావిత్రి, శ్రీరాములు ప్రచార కార్యదర్శులు నాగరాజు, రవి ఉపాధ్యక్షులు బి. వేంకటేశ్వర్లు, ఎం. లలిత, రాము, జిల్లా కార్యదర్శులు నిరంజన్, రమాదేవి జిల్లా కార్యవర్గ సభ్యులు మోయిజ్ ఖాన్, సుధ, యాదగిరి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పంజాగుట్టలో కార్పొరేటర్ పర్యటన

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 10(వార్తా వేదిక సూర్య):**
సోమాజిగూడ డివిజన్ పంజాగుట్ట పోచమ్మ బస్తిలో గత నెల రోజులుగా సివరేజ్ వాటర్ ఫ్లో అవుతుందన్న విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్,డిజీయం వంశి తో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని సూచించారు.



# ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డుపై కన్నేసిన నితీశ్ రెడ్డి!

అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయం చవిచూసింది. అన్ని విభాగాల్లో విఫలమై సిరీస్‌లో ఆధిక్యాన్ని 1-1తో సమం చేసుకుంది. ఓటమిపాలైనప్పటికీ భారత శిబిరంలో నితీశ్ కుమార్ రెడ్డి ప్రదర్శన ఓదార్పు ఇచ్చింది. ఈ యువ ఆల్‌రౌండర్ రెండు ఇన్నింగ్స్‌ల్లో టీమిండియా ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఛేదనలో నితీశ్ కుమార్ రెడ్డి 47 బంతుల్లో 42 పరుగులు చేశాడు. ఆరు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఈ తెలుగు తేజం 54 బంతుల్లో 42 పరుగులు చేశాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు సాధించాడు. ఈ క్రమంలో నితీశ్ రెడ్డి అరుదైన రికార్డు కూడా నెలకొల్పాడు. ఏడో స్థానంలో లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్ ఆర్డర్‌లో వచ్చి ఓ టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ టాప్ స్కోరర్‌గా నిలిచిన భారత నాలుగో బ్యాటర్‌గా చందు బోర్డే, ఎంఎస్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్ సరసన నితీశ్ రెడ్డి నిలిచాడు. అయితే నితీశ్ రెడ్డి మరో అరుదైన రికార్డుపై కన్నేశాడు. మరో ఆరు సిక్సర్లు సాధిస్తే ఆస్ట్రేలియాలో టెస్టు ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన పర్యాటక జట్టు బ్యాటర్‌గా నితీశ్ చరిత్ర సృష్టిస్తాడు. కంగారూల గడ్డపై సుదీర్ఘ ఫార్మాట్‌లో క్రిస్ గేల్, వివ్ రిచర్డ్స్ 12 సిక్సర్లు సాధించి సంయుక్తంగా రికార్డు కొనసాగిస్తున్నారు. కాగా, తొలి రెండు టెస్టుల్లోనే నితీశ్ ఏడు సిక్సర్లు బాదాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బొలాండ్ బౌలింగ్‌లో రెండేసి సిక్సర్లు, మిచెల్ మార్ష్, మిచెల్ స్టార్క్, లబుషేన్ బౌలింగ్‌లో ఒక్కో సిక్సర్ బాదాడు. ఈ క్రమంలో ఇప్పటికే ఆస్ట్రేలియాలో ఫాస్ట్ బౌలింగ్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన భారత బ్యాటర్‌గా నితీశ్ రెడ్డి మరో అరుదైన ఘనత అందుకున్నాడు. పేస్ బౌలింగ్‌లో ఆరు సిక్సర్లు బాదాడు. అంతకుముందు ఈ రికార్డు జహీర్ ఖాన్, రిషభ్ పంత్, అజింక్య రహానె, రోహిత్ శర్మల పేరిట సంయుక్తంగా ఉండేది. ఈ ఆటగాళ్లంతా ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లు చొప్పున బాదారు. ఇక ఓవరాల్‌గా స్పిన్-పేస్‌లో ఆస్ట్రేలియా గడ్డపై అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో రిషభ్ పంత్-రోహిత్ శర్మ (10), వీరేంద్ర సెహ్వాగ్ (8) టాప్-3లో ఉన్నారు. మూడో టెస్టులో కనీసం సెహ్వాగ్ రికార్డును నితీశ్ బ్రేక్ చేసే అవకాశం ఉంది. గబ్బా వేదికగా శనివారం నుంచి మూడో టెస్టు జరగనుంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 5.50 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.

# బాక్సింగ్ డే టెస్టుకు లక్ష టికెట్లు హాట్ కేకుల్లా..!

భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆసక్తికరంగా సాగుతోంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా సంపూర్ణ ఆధిపత్యం చెలాయించి 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి బోణీ కొట్టింది. అడిలైడ్ వేదికగా జరిగిన డే/నైట్ టెస్టులో ఆస్ట్రేలియా అద్భుతంగా పుంజుకుని 10 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో భారత జట్టు ఆధిక్యాన్ని 1-1తో సమం చేసింది. ఆటతో పాటు ఆటగాళ్ల మధ్య గొడవలు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని మరింత రసవత్తరంగా మార్చింది. తొలి టెస్టులో హర్షిత్ రాణా %శ% మిచెల్ స్టార్క్‌బీ యశస్వీ జైస్వాల్ X మిచెల్ స్టార్క్ మధ్య కవ్వింపులు సాగాయి. ఇక రెండో టెస్టులో ట్రావిస్ హెడ్ %శ% మహ్మద్ సిరాజ్ మధ్య హైవోల్టేజ్‌తో జరిగిన వాగ్వాదం ఐసీసీ చర్యలు తీసుకునేంత స్థాయి వరకు వెళ్లింది. సాధారణంగా బలమైన జట్లు భారత్ %శ% ఆస్ట్రేలియా మ్యాచ్ అంటే హోరాహోరీగా సాగుతోంది. దీనికి తోడుగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే ఇరు జట్లకు కీలకంగా మారడంతో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల తర్వాత ప్రారంభం కానున్న బాక్సింగ్ డే టెస్టు తొలి రోజు టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. మూడో టెస్టు మొదలుకాకముందే నాలుగో టెస్టుకు భారీ డిమాండ్ నెలకొంది. తొలి రోజుకు సంబంధించి అందుబాటులో ఉన్న పబ్లిక్ టికెట్లన్నీ అమ్ముడయ్యాయని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. మెల్‌బోర్న్ స్టేడియం కెపాసిటీ దాదాపు లక్ష మందికి ఉంటుంది. కాగా, అడిలైడ్ పింక్ బాల్ టెస్టుకు మూడు రోజుల్లో 1,35,012 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ క్రమంలో 2014-15లో అయిదు రోజులు పాటు సాగిన అడిలైడ్ టెస్టుకు హాజరైన గరిష్ఠ ప్రేక్షకుల సంఖ్య 113,009 రికార్డు బ్రేక్ అయ్యింది.

**ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్**

నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్ - భారత్ విజయం
డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ - ఆస్ట్రేలియా విజయం
డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)
డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)
జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).



# హర్యానా చేతిలో తెలుగు టైటాన్స్ ఘోర పరాజయం



ప్రో కబడ్డీ లీగ్ సీజన్-11లో తెలుగు టైటాన్స్ మరో ఓటమి చవిచూసింది. పుణె వేదికగా సోమవారం హర్యానా స్టీలర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 46-25 పాయింట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ సీజన్‌లో నొయిడా వేదికగా అంతకుముందు తలపడిన మ్యాచ్‌లో హర్యానాను చిత్తు చేసిన టైటాన్స్.. నిన్నటి మ్యాచ్‌లో సత్తాచాటలేకపోయింది. 21 పాయింట్ల తేడాతో ఓటమిపాలై ఆరో స్థానానికి పడిపోయింది. ఈ సీజన్‌లో 18 మ్యాచ్‌లు ఆడిన తెలుగు టైటాన్స్ 10 విజయాలు, 8 ఓటములు చవిచూసింది. మరోవైపు హర్యానా 14 విజయాలు, 4 పరాజయాలతో టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది. కాగా, మ్యాచ్ ఆరంభం నుంచి హర్యానా పాయింట్ల వేట కొనసాగించింది. తొలి అర్ధభాగంలో టైటాన్స్‌ను రెండు సార్లు ఆలౌట్ చేసింది. ఫస్టాఫ్‌ను 28-9 భారీ తేడాతో ముగించింది. రెండో అర్ధభాగంలో తెలుగు టైటాన్స్ పుంజుకుంది. ప్రత్యర్థిని ప్రతిఘటించి ఓటమి అంతరాన్ని తగ్గించుకుంది. హర్యానా స్టీలర్స్ జట్టులో శివమ్ పటారే 12, వినయ్ 7 పాయింట్లు సాధించారు. తెలుగు టైటాన్స్ జట్టులో అశిష్ 13 పాయింట్లతో పోరాడాడు. పుణె వేదికగా జరిగిన మరో మ్యాచ్‌లో పుణెరి పల్టాన్‌పై దబాంగ్ ఢిల్లీ 26-30 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన తొలి అర్ధభాగంలో 10-12తో ఢిల్లీ ఆధిక్యంలో నిలిచింది. అదే జోరును సెకండ్ హాఫ్‌లోనూ ప్రదర్శించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. పుణెరి జట్టులో మోహిత్ (7) టాప్ స్కోరర్. ఢిల్లీ కెప్టెన్ అషు మాలిక్ 13 పాయింట్లతో విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో 17 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో దబాంగ్ ఢిల్లీ నాలుగో స్థానంలో ఉంది. మరోవైపు 18 మ్యాచ్‌ల్లో పుణెరి ఏడు విజయాలతో ఏడో స్థానంలో ఉంది. కాగా, పుణె వేదికగానే రాత్రి 8 గంటలకు గుజరాత్ జెయింట్స్‌తో జైపుర్ పింక్ పాంథర్స్, రాత్రి 9 గంటలకు బెంగాల్ వారియర్స్‌తో బెంగళూరు బుల్స్ తలపడనున్నాయి.

# విధ్వంసం సృష్టించిన విప్రజ్ నిగమ్

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త ఆటగాడు విప్రజ్ నిగమ్ విధ్వంసం సృష్టించాడు. ఈ బ్యాట్స్‌మెన్ తుఫాన్ ఇన్నింగ్స్ ఆడటం వల్లే యూపీ 4 వికెట్ల తేడాతో ఆంధ్రప్రదేశ్‌ను ఓడించి టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. ఇరు జట్ల మధ్య ఉత్కంఠ రేపిన మ్యాచ్ జరిగింది. విప్రజ్ అలాంటి ఇన్నింగ్స్ ఆడాడు. రింకూ సింగ్ ఇన్నింగ్స్ అదిరిపోయింది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఆ జట్టు ఇప్పుడు ఢిల్లీతో పోటీ పడాల్సి ఉంది. దీంతో యూపీ జట్టు 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగింది. ఇటువంటి పరిస్థితిలో జట్టు వికెట్ నష్టపోకుండా 70 పరుగులు చేసింది. అది కూడా 8.1 ఓవర్లలో కావడం విశేషం. అయితే, మిడిలార్డర్‌లో ఏ బ్యాట్స్‌మెన్ కూడా నిలదొక్కుకోలేకపోయాడు. దీంతో ఆ జట్టు 109 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు పుంజుకుంది. ఆ తర్వాత విప్రజ్ నిగమ్‌కి రింకూ సింగ్ మద్దతు లభించింది. దీంతో జట్టు 24 బంతుల్లో 48 పరుగులు చేయాల్సి ఉంది. ఇద్దరూ మళ్లీ పరుగులు చేయడం ప్రారంభించారు. కేవలం మూడు ఓవర్లలోనే ఇద్దరూ కలిసి 48 పరుగులు చేశారు. కేవీ శశికాంత్ 17వ ఓవర్ వేసినప్పటికీ 22 పరుగులు ఇచ్చాడు. రింకూ సిక్సర్ కొట్టినా అసలు అద్భుతం మాత్రం విప్రజ్ చేసి చూపించాడు. మూడు సిక్సర్లు బాదాడు. ఈ విధంగా అతను కేవలం 8 బంతుల్లో 27 పరుగులు చేయడంతో జట్టు కేవలం 19 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. విప్రజ్ తన ఇన్నింగ్స్‌తో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకున్నాడు.రింకూ కూడా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి 22 బంతుల్లో 27 పరుగులు చేసింది. దీనికి ముందు విప్రజ్ కూడా బంతితో అద్భుతాలు చేశాడు. విప్రజ్ 20 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. ఆంధ్ర జట్టులో కెప్టెన్ రికీ భుయ్ 18 బంతుల్లో 23 పరుగులు చేశాడు. శశికాంత్ 8 బంతుల్లో 23 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇది కాకుండా ప్రసాద్ 22 బంతుల్లో 34 పరుగులతో అజేయంగా నిలిచాడు. చివర్లో ఆ జట్టు 2.4 ఓవర్లలో 43 పరుగులు చేసి స్కోరును 150 దాటేసింది. అయితే, ఈ ప్రయత్నం చేసినా యూపీ జట్టు లక్ష్యాన్ని ఛేదించింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఈ ఆటగాడిని రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది.

# టీమిండియాలో అశ్విన్‌ను తప్పించండి: పుజారా

భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆసక్తికరంగా సాగుతోంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా సంపూర్ణ ఆధిపత్యం చెలాయించి 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి బోణీ కొట్టింది. అడిలైడ్ వేదికగా జరిగిన డే/నైట్ టెస్టులో ఆస్ట్రేలియా అద్భుతంగా పుంజుకుని 10 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో భారత జట్టు ఆధిక్యాన్ని 1-1తో సమం చేసింది. ఆటతో పాటు ఆటగాళ్ల మధ్య గొడవలు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని మరింత రసవత్తరంగా మార్చింది. తొలి టెస్టులో హర్షిత్ రాణా %శ% మిచెల్ స్టార్క్‌బీ యశస్వీ జైస్వాల్ %శ% మిచెల్ స్టార్క్ మధ్య కవ్వింపులు సాగాయి. ఇక రెండో టెస్టులో ట్రావిస్ హెడ్ X మహ్మద్ సిరాజ్ మధ్య హైవోల్టేజ్‌తో జరిగిన వాగ్వాదం ఐసీసీ చర్యలు తీసుకునేంత స్థాయి వరకు వెళ్లింది. దీనికి తోడుగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే ఇరు జట్లకు కీలకంగా మారడంతో సిరీస్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే మూడో టెస్టు భారత తుది జట్టులో మార్పులు చేయాలని మాజీలు, విశ్లేషకులు సూచిస్తున్నారు. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను తీసుకోవాలని ఛతేశ్వర్ పుజారా అన్నాడు. యువ పేసర్ హర్షిత్ రాణాను ప్లేయింగ్ 11లో కొనసాగించాలన్నాడు. "తుది జట్టులో ఒక్క మార్పు చోటు చేసుకుంటుందని భావిస్తున్నా. బ్యాటింగ్‌లో అంచనాలను అందుకోలేకపోతున్న నేపథ్యంలో అశ్విన్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ వస్తాడనుకుంటున్నా. హర్షిత్ రాణా స్థానంలో మరో పేసర్‌ను తీసుకోవాలా అని అడిగితే.. వద్దని చెబుతాను. తొలి మ్యాచ్‌లో బాగా ఆడిన అతనికి మద్దతు ఇవ్వాలి" అని పుజారా పేర్కొన్నాడు. తొలి టెస్టులో ఆడిన సుందర్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 31 పరుగులు చేశాడు. 17 ఓవర్లు బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టాడు. రెండో టెస్టు ఆడిన అశ్విన్ 29 పరుగులు చేశాడు. 18 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక్క వికెట్ పడగొట్టాడు. మరోవైపు హర్షిత్ రాణా తొలి టెస్టులో 29 ఓవర్లు బౌలింగ్ చేసి నాలుగు వికెట్లు తీశాడు. రెండో టెస్టులో 16 ఓవర్లలో 5.40 ఎకానమీ రేటుతో పరుగులిచ్చి వికెట్ పడగొట్టలేదు. కాగా, బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా శనివారం నుంచి మూడో టెస్టు జరగనుంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 5.50 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.



# అందుగుల ముత్యాలు మృతి బాధాకరం...

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ డిసెంబర్ 10 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని సర్పంచ్ కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా నాయకులు అందుగుల ముత్యాలు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాధానికి గురై నల్లగొండలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు..విషయం తెలుసుకున్న దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో గల వారి నివాసంలో భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఉండి నిస్వార్ధంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసాడని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించాడని ఆయన తెలిపారు..వారి కుటుంబానికి అన్ని విధాల తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున



మాధవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ఎమ్. ఏ సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది సెట్టి పెద్దిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎమ్. ఏ కైజర్ ఖాన్,బంజారా సంఘం మండల అధ్యక్షులు రామావత్ లాలు నాయక్, కొందలపాడు మాజీ సర్పంచ్ యాదగిర పెండ్లిపాకుల సర్పంచ్ మధు నాయక్ డిండి మాజీ సర్పంచ్ శైలేస్ గుమ్మడివెల్లి మాజీ సర్పంచ్ ఆదిరాల రాములు చెన్నారం మాజీ సర్పంచ్ రామా శీను నాయక్ దేవత్ పలి మాజీ సర్పంచ్ ముదిగొండ దుర్గయ్య పేర్వాల మాజీ ఎంపీటీసీ పేర్వాల వెంకటయ్య అంబేద్కర్ కాలనీ నాయకులు దున్న శ్రీనివాస్ మొద్దు నరసింహ ముదిగొండ జై రాములు కేష్యతండా గిరిజన నాయకులు రామావత్ లచ్చు నాయక్ కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎస్సి సెల్ నాయకులు అందుగుల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్కుల బక్కులు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, కోట్ల జగదీశ్ పటేల్,మాజీ సర్పంచ్ రామావత్ రవి నాయక్, సిసి బ్యాంక్ కొండమల్లేపల్లి మాజీ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ పందుల వెంకటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ నేతన్నలకు శుభవార్త


**త్వరలోనే చేనేత రుణమాఫీ**


**మంత్రి తుమ్మల కీలక ప్రకటన**

**హైదరాబాద్,డిసెంబర్ 10(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మ్నొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలు చేస్తామన్నారు. 'చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందుకు రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏక రూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు.

## పవర్‌ఫుల్‌కథలో
# రిషబ్, ప్రభాస్

పాన్ ఇండియా నెంబర్ వన్ స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం పవర్ ఫుల్ లైనప్ తో బిజీగా ఉన్నాడు. ఎలాంటి కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా కూడా బడ్జెట్ లెక్కలు కనీసం 350 కోట్లకు తక్కువ ఉండడం లేదు. ప్రభాస్ స్టార్ ఇమేజ్ మీద ప్రస్తుతం ఇండస్ట్రీలో 2 వేల కోట్లకు పైగా పెట్టుబడులు ఉన్నాయంటే అతని క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సలార్ 2, కల్కి 2 అలాగే రాజా సాబ్ సినిమాలు ప్రస్తుతం లైనప్ లో ఉన్నాయి. అలాగే హను రాఘవపూడి దర్శకత్వంలో "ఫౌజీ" షూటింగ్ లో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ముందుగా "ది రాజా సాబ్" సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో "స్పిరిట్" కోసం సెట్స్ పైకి వెళ్లనున్నారు. ఇంతకు ముందు సలార్ తో భారీ విజయాన్ని అందుకున్న హొంబాలే ఫిలిమ్స్, ప్రభాస్ తో మరో మూడు పాన్ ఇండియా ప్రాజెక్టులను ప్రకటించడం ద్వారా అందరిలో ఆసక్తిని పెంచింది. ఇందులో ఇప్పటికే "సలార్ 2" ఫిక్స్ అయిన సంగతి తెలిసిందే. ఇక మిగిలిన రెండు ప్రాజెక్టులపై ఆసక్తికర సమాచారం వెలుగులోకి వచ్చింది. కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి ప్రస్తుతం హొంబాలే ఫిలిమ్స్‌లో "కాంతార 2" మీద పనిచేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ప్రభాస్ కోసం కథలు వెతుకుతున్న క్రమంలో రిషబ్, డార్లింగ్ కి సుటయ్యే ఒక పవర్ఫుల్ కథను ఇటీవల మేకర్స్ కి వినిపించారట. ఇది ప్రభాస్ కెరీర్ లో ఒక విభిన్న చాప్టర్ అవుతుందని





భావిస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్టుకు దర్శకత్వ బాధ్యతలు ఎవ రిది అనేది ఇంకా స్పష్టత రాలేదు. ముందుగా ప్రశాంత్ వర్మ, లోకేష్ కనగరాజ్ అనే పేర్లు వినిపించినప్పటికీ, అది ఎంతవరకు నిజమో తెలి యాల్సి ఉంది. మరోవైపు, రిషబ్ శెట్టి ఇప్పటికే "జై హనుమాన్", "ఛత్రపతి వీరశివాజీ" సిని మాలకు అఫీషియల్‌గా ఓకే చెప్పారు. టాలీవుడ్ లో మరో ప్రాజెక్టుపై కూడా చర్చలు జరుగు తున్నాయని సమాచారం. ఈ డిటైల్స్ ప్రభాస్ అభిమానులను మరింత ఉత్సాహపరుస్తున్నాయి. ప్రభాస్ రాబోయే ప్రాజెక్టులలో సలార్ 2 మరియు కల్కి 2898 ఏడి సీక్వెల్ పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి."కల్కి 2"వచ్చే ఏడాది లేదా ఆ సంవత్సరం చివర్లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే ఈ ప్రాజెక్టు యొక్క విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేదు. ఇక ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న అన్ని ప్రాజెక్టులూ భారీ బడ్జెట్ తో రూపొందుతుండటంతో, వీటి ప్రభావం టాలీవుడ్ మరియు పాన్ ఇండియా స్థాయిలో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి. ఇదిలా ఉండగా, ప్రభాస్ తీరిక లేకుండా ప్రాజెక్ట్ లను సెట్ చేసుకుంటున్నప్పటికి, ఏ ఒక్క ప్రాజెక్ట్ పై కూడా తన ఫోకస్ ను తగ్గించకుండా ముందుకు సాగడం ఫ్యాన్స్ లో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఏ ప్రాజెక్టు అయినా అభిమానుల అంచనాలను అందుకునేలా ఉంటుందని చెప్పవచ్చు. ప్రభాస్ దూకుడు చూస్తుంటే, రాబోయే రోజుల్లో ప్రతీ ఏడాదికి రెండు సినిమాలతో సర్ ప్రైజ్ చేస్తాడని అనిపిస్తోంది.



# ఆఫ్రికా అడవుల్లో మహేష్, జక్కన్న

రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో ఓ సినిమా ఉంటుందనే విషయం తెలిసిందే. ఈ సినిమా కథాంశం గురించి ఇప్పుడు ఓ వార్త వైరల్ అవుతుంది. అడవుల్లో సాగే యాక్షన్ అడ్వెంచర్‌గా ఉండే ఈ సినిమాను ఆఫ్రికన్ అడవుల్లో చిత్రీకరించాలని జక్కన్న ప్లాన్ వేస్తున్నాడు. సూపర్ స్టార్ మహేష్‌బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కబోతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి ఏళ్ళు దాటిపోయింది. దీనికోసం పక్కా ప్లాన్ అంతా పూర్తయిన తర్వాతే సెట్స్ పైకి తీసుకు రావాలని జక్కన్న బలంగా ఫిక్స్ అయ్యాడు. ఎక్కువ టైమ్ తీసుకున్నా కూడా ప్రాజెక్ట్ చాలా గ్రాండ్‌గా ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నారు.

ఆఫ్రికా అడవుల్లో ఇప్పటికే లొకేషన్స్ కోసం వేట మొదలెట్టిన రాజమౌళి గ్రాఫిక్స్ కోసం హాలీవుడ్ సంస్థలతో చర్చలు కూడా జరిపారు. ఇక సినిమా ఎప్పుడు ఎలా మొదలవుతుంది అనే విషయంలో మరో ఆసక్తికరమైన అంశం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమా కూడా రెండు భాగాలుగా రూపొందబోతున్నట్లు సమాచారం. రాజమౌళి సినిమాలంటేనే భారీ అంచనాలు, గొప్ప కథనాలు, మరియు విజువల్ గ్రాండియర్ ఉంటాయని తెలిసిన విషయమే. ఇక రాజమౌళి బాహుబలి సిరీస్‌తో రెండు భాగాల కథనానికి నాంది పలికాడు. "బాహుబలి: ద బిగినింగ్" – "బాహుబలి: ద కంక్లూజన్" సినిమాలు ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని సాధించడమే కాకుండా రెండు భాగాల సినిమాలకు కొత్త ట్రెండ్‌ను తీసుకొచ్చాయి. ఆ తర్వాత పుష్ప, సలార్, కల్కి, దేవర వంటి పాన్ ఇండియా సినిమాలు ఈ ఫార్మాట్‌ను ఫాలో అవుతున్నాయి. ఇప్పుడు మహేష్‌బాబు29 కూడా రెండు భాగాలుగా తెరకెక్కి ప్రేక్షకులను ఆకట్టుకోనున్నట్లు సమా చారం. మహేష్‌బాబు29 ప్రాజెక్ట్ కోసం వెయ్యి కోట్ల బడ్జెట్‌ను కేటాయించడం మరో విశేషం. ఇది టాలీవుడ్‌లోనే కాదు, భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డుగా నిలుస్తుంది. దుర్గా ఆర్ట్స్ పై కె.ఎల్. నారాయణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేవలం భారీ బడ్జెట్‌తోనే కాదు, ఈ సినిమాను రెండు భాగాలుగా చేయడంతో స్టోరీలో డెప్త్, గ్రాండ్ విజువల్స్‌ను ప్రెజెంట్ చేయడంలో మరో విశేషం. మహేష్‌బాబు29వ కథ కూడా అంతర్జాతీయ స్థాయి ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా రూపొందిస్తుండటం విశేషం. మొదటి భాగం ఆసక్తికరంగా ముగిసి, రెండో భాగం కోసం ఆడియెన్స్ వేచిచూడడం అనేది ప్రస్తుతం పాన్ వరల్డ్ సినిమాల్లో ట్రెండ్‌గా మారింది. బాహుబలి తర్వాత ఆ ఫార్మాట్ ఎంత సక్సెస్ అయ్యిందో పుష్ప-2, సలార్-2, దేవర-2 వంటి సినిమాలు చెబుతున్నాయి. తాజా సినిమా స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే ఫినిష్ అయ్యింది, జనవరిలో మహేష్‌బాబు షూటింగ్ ప్రారంభమవుతుందని సమాచారం.

## చీరకట్టులో మెరిసిన నిధి అగర్వాల్

బ్యూటిఫుల్ మేకోవర్ తో ఎప్పటికప్పుడు తన అభిమానులను, మూవీ లవర్స్ ను ఆకట్టుకుంటుంది హీరోయిన్ నిధి అగర్వాల్. ఆమె వెస్టన్, ట్రెడిషనల్... ఇలా ఎలాంటి దుస్తుల్లో అయినా చూపు తిప్పుకోనివ్వకుండా ముస్తాబవుతుంటుంది. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో చీరకట్టులో మెరిసింది నిధి అగర్వాల్. సోషల్ మీడియాలో నిధి అగర్వాల్ ట్రెడిషనల్ మేకోవర్ ఫొటోస్ వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో నిధి చాలా బాగుందంటూ నెటిజన్స్ కామెంట్స్ రాస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో రెండు భారీ చిత్రాల్లో నటిస్తుంది. రెబెల్ స్టార్ ప్రభాస్ సరసన "రాజా సాబ్", పవర్ స్టార్ తో "హరి హర వీరమల్లు" మూవీస్ చేస్తోంది. ఈ రెండు బిగ్ టికెట్ రిలీజ్ లతో వచ్చే ఏడాది ప్రేక్షకుల్ని అలరించబోతోంది నిధి అగర్వాల్.





## ఐదు రోజుల్లో 922 కోట్లు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటించిన పుష్ప 2 సినిమా సంచలన విజయంతో దూసుకుపోతుంది. రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ చేశారు మేకర్స్. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాను టాలీవుడ్ టాప్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించారు. మొదటి ఆట నుండే పాజిటివ్ టాక్ తో దూసుకుపోతున్న ఈ సినిమా కాసుల వర్షం కురిపిస్తుంది. కేవలం విడుదలైన 4 రోజుల్లోనే 829 కోట్ల గ్రాస్ వసూలు చేసింది పుష్ప 2. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల అయ్యింది. అందుకే ముందు నుండే పుష్ప పై భారీ అంచనాలు ఉండడంతో తెలుగుతో పాటు మిగిలిన భాషల్లో కూడా సత్తా చాటుతుంది. ముఖ్యంగా హిందీలో పుష్ప 2 వసూళ్లు భారీ స్థాయిలో వస్తున్నాయి.

పుష్ప 2 చిత్రానికి ఈ ఐదు రోజులు అదిరిపోయే కలెక్షన్లు వచ్చాయి. నాలుగు రోజుల్లోనే 829 కోట్లు రాబట్టి బాక్సాఫీస్‌కు కునుకు లేకుండా చేసిన ఈ సినిమా.. ఐదో రోజు 93 కోట్లు రాబట్టింది. ఆదివారం అయితే హయ్యస్ట్ అన్నట్టుగా రెండు వందల కోట్ల వరకు రాబట్టింది. మరోవైపు ఒక్క హిందీ మార్కెట్లోనే 86 కోట్లు కొల్లగొట్టేసింది. అయితే సోమవారం, మంగళవారం వర్కింగ్ డేస్ అయినప్పటికీ.. కలెక్షన్లు తగ్గలేదు. మొదటి మూడు రోజుల మాదిరి కాకుండా.. సగటున వంద కోట్లు రాబట్టింది. మొదటి మూడు రోజులు ప్రతీ రోజూ 150 నుంచి 200 కోట్లకు పైగా రాబట్టిన పుష్ప 2 ఐదో రోజు మాత్రం 93 కోట్లు తీసుకువచ్చింది.

## శకుంతలక్కయ్యా.. రిలీజ్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' నుంచి ఓ పాటను మంగళవారం రిలీజ్ చేశారు. ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ప్రమోషనల్ మెటీరియల్ ఇప్పటికే పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. రీసెంట్ గా రిలీజ్ అయిన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా నుంచి శకుంతలక్కయ్యా సాంగ్ ని రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ ఎనర్జిటిక్ పార్టీ బీట్స్ తో ఈ సాంగ్ ని కంపోజ్ చేశారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ మాస్ ని ఆకట్టుకున్నాయి. సింగర్ ఉమా నేహా పవర్ ఫుల్ వోకల్స్ మరింత ఎనర్జీని తీసుకొచ్చాయి. ఈ సాంగ్ లో మాస్ డ్యాన్స్ మూమెంట్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. పెర్ఫెక్ట్ పార్టీ సాంగ్ గా అలరించిన ఈ పాట ఇన్స్టంట్ హిట్ అయ్యింది. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.





## ఈ నెల 13న తెలుగులోకి మలయాళ మూవీ

### అట్టహాసంగా ప్రి రిలీజ్ ఈవెంట్

ఇటీవల మలయాళంలో సూపర్ హిట్టయిన స్టార్ హీరో, దర్శకుడు జోజు జార్జ్ సినిమా "పని" ఈ నెల 13న తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో అభినయ కీలక పాత్రలో నటించింది. ఆమ్ వర్ద్ ఎంటర్ టైన్ మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. పని సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ మంగళవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు, డైరెక్టర్ వీరశంకర్ మాట్లాడుతూ పని సినిమా మలయాళంలో మంచి విజయాన్ని సాధించిందని, ఇదొక సెన్సబుల్ ఫిల్మ్ అని అన్నారు. జోజు జార్జ్ మంచి నటుడిగా ఎన్నో అవార్డ్ లు అందుకున్నారని ప్రశంసించారు. తెలుగు ఫిలింఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ – మలయాళ సినిమా అంటే తనకు ప్రత్యేకమైన గౌరవం ఉందని, కంటెంట్‌ను గౌరవిస్తూ మంచి విజయాలు సాధిస్తున్నారన్నారు.



# బాలీవుడ్‌లో బుట్టబొమ్మ

'రాధేశ్యామ్' తర్వాత పెద్దగా కనిపించని బుట్టబొమ్మ పూజా హెగ్డే మళ్లీ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలుగులో ఈ అమ్మడు పెద్దగా ఆఫర్లు దక్కించుకోలేక పోతుంది. కానీ తమిళ్, హిందీలో మాత్రం ఈ అమ్మడు రెగులర్‌గా సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంటూ ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటి తమిళ్ స్టార్ హీరో సినిమా కావడం విశేషం. ఇప్పుడు హిందీలో యంగ్ స్టార్ హీరో వరుణ్ ధావన్‌కి జోడీగా నటించే అవకాశం దక్కింది. ఈ విషయాన్ని పూజా హెగ్డే స్వయంగా సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. వరుణ్ ధావన్ ఇటీవల సమంతతో కలిసి సిటాడెల్ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ వెబ్ సిరీస్‌కి మంచి స్పందన వచ్చింది. అంతే కాకుండా వరుణ్ ధావన్‌కి నటుడిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. ఇప్పుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో వరుణ్ ధావన్ సినిమాకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమాను వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా పూజా హెగ్డేను ఎంపిక చేశారు. త్వరలోనే ఈమె వరుణ్ ధావన్‌తో కలిసి షూటింగ్‌లో పాల్గొనబోతుంది. ఈ సినిమాకు 'హై జవానీ తో ఇస్క్ హోనా హై' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. వరుణ్ ధావన్, పూజా హెగ్డే కాంబోలో సినిమా కచ్చితంగా ఆకట్టుకుంటుంది అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ కచ్చితంగా వర్కౌట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. పూజా హెగ్డేకి ఇది అతి పెద్ద ఛాన్స్‌గా చెప్పుకోవచ్చు. ఆఫర్లు లేకుండా దిక్కులు చూస్తున్న బుట్ట బొమ్మకి ఈ ఛాన్స్ రావడంతో మళ్లీ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. టాలీవుడ్‌లో ఒకానొన సమయంలో చాలా బిజీగా ఉండి స్టార్ హీరోలకు సైతం డేట్లు ఇవ్వలేని పరిస్థితి నుంచి ఒక్కసారిగా ఈ అమ్మడు మొత్తం మారిపోయింది. బిజీ బిజీగా సినిమాలు చేసే స్థాయి నుంచి ఆఫర్లు లేని స్థాయికి వచ్చింది. ముందు ముందు ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. తద్వారా టాలీవుడ్‌లో ఈమెకు మళ్లీ పిలిచి మరీ ఆఫర్లు ఇస్తారు. టాలీవుడ్‌లో ఈమె చివరగా చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. అందుకే ఆఫర్లు తగ్గాయి అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**